# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 30 జనవరి 2026




## ఈసం పాపయ్య కుటుంబాన్ని పరామర్శించిన న్యూడెమోక్రసీ నేతలు

**గుండాల, జనవరి 29 (నినాదం):**
మండల కేంద్రంలోని జగ్గాయిగూడెం గ్రామానికి చెందిన మాజీ పటేల్ ఈసం పాపయ్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందగా గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించి దశ దిన కర్మలకు గుండాల సర్పంచ్ కోరం సీతా రాములు ఆధ్వర్యంలో న్యూడేమోక్రసి నేతలు 15 కేజీలు మంచి నూనె డబ్బా అందజెశారు. ఈ సందర్భంగా గుండాల సర్పంచ్ కోరం సీతారాములు మాట్లాడుతూ ఈసం పాపయ్య కుటుంబానికి (సిపిఐఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, అన్ని రకాలుగా అండగా నిలబడతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈసం కృష్ణ, మానాల ఉపేందర్, ఎర్రయ్య, వూకె రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ ఓ సి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ ప్రతినిధి, జనవరి 29.(నినాదం)**
నిర్మల్ రూరల్ మండలం భాగ్యనగర్ గ్రామానికి చెందిన గంటడి స్వప్న కు అనారోగ్య కారణంగా హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స నిమిత్తం రూ. 5,50,000/ల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి చెక్కునుచెక్కును బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి లబ్ధిదారు కుటుంబ సభ్యులకు అందజేశారు. మండల నాయకులు రాజేందర్, సన్నిత్ రెడ్డి, సృజన్, భోజన్న తో పాటు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చేతుల మీదుగా నామినేషన్ వేసిన మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బృంగి రత్నమాల

**కల్వకుర్తి, జనవరి 29 (నినాదం)**
కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 7 వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి గురువారం నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి రత్నమాల ఆనంద్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించి కల్వకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీ సింగ్, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కొమ్మగోని రవి గౌడ్, పడకంటి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# మినీ మేడారం జాతరలో సేవా వైభవం

**అన్నప్రసాద వితరణతో అమ్మవారి భక్తులకు ఆతిథ్యం**

- దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్, ఎస్.కె.టి గ్రూప్స్, ఆర్యవైశ్య సంఘాల సహకారంతో ఏర్పాటు
- ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్
- పలువురు ప్రముఖులను ఘనంగా సత్కరించిన దోసపాటి వెంకటేశ్వరరావు





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జనవరి29(నినాదం)**
మణుగూరు మండలం తోగ్గూడెంలో వెలసిన మినీ మేడారం సమ్మక్క–సారలమ్మ ఆలయం పరిసరాలు జాతర సందర్భంగా భక్తిశ్రద్ధలతో పులకించాయి. అమ్మవారి దర్శనార్థం తరలివచ్చిన వేలాది భక్తులతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని వాసవి క్లబ్, వనితా క్లబ్, ఆర్యవైశ్య మహాసభ మణుగూరు కమిటీ, దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్, ఎస్.కె.టి గ్రూప్స్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తి భావంతో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి హాజరైన ఆర్యవైశ్య ప్రముఖులు ముందుగా సమ్మక్క–సారలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆర్చనలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఎస్.కె.టి గ్రూప్స్ అధినేత దోసపాటి వెంకటేశ్వరరావు సారథ్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్, మణుగూరు సింగరేణి ఏరియా జీఎం లాంఛనంగా ప్రారంభించారు. అమ్మవారి నామస్మరణల మధ్య భక్తులకు అన్నప్రసాదం వడ్డించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో స్వీకరించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, మేడారం సమ్మక్క–సారలమ్మ జాతర అనేది కేవలం పండుగ మాత్రమే కాకుండా గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. జాతర వేళ అన్నదానం చేయడం మహాపుణ్యమని, అమ్మవారి సన్నిధిలో భక్తులకు సేవ చేయడం జీవితానికి ధన్యతనిస్తుందని పేర్కొన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అభినందించారు. అమ్మ వార్లు వెలసిన నాటి నుండి అన్నప్రసాద వితరణ చేయడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలుగూరి నగేష్ కుమార్, సభ్యత్వ నమోదు కమిటీ చైర్మన్ పల్లెర్ల చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు దారా ధీరజ్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యవర్గ సభ్యులు సాయి హేమంత్ కుమార్, జే.శ్యామ్, దోసపాటి పిచ్చేశ్వరరావు, దోసపాటి నాగేశ్వరరావు, చిత్తలూరి ఉమా, రమేష్, బచ్చు స్వరాజరావు, కొత్తగుండ్ల రామచంద్రరావు, కోటగిరి సందీప్, బండారు నరసింహారావు, విశ్వనాథ గుప్తా, రేపాక వెంకటరమణ, వివిధ శాఖల అధికారులు, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ముఖ్య అతిథులను ఎస్.కె.టి గ్రూప్స్ అధినేత దోసపాటి వెంకటేశ్వరరావు శాలువలతో ఘనంగా సత్కరించారు. అమ్మవారి కృపతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సేవా కార్యక్రమం మినీ మేడారం జాతరలో భక్తి–సేవల సమ్మేళనంగా నిలిచిందని భక్తులు హర్షం వ్యక్తం చేశారు.







## విహారయాత్ర పేరుతో పాఠశాలను నిర్లక్ష్యం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**చింతపల్లి, జనవరి 29(నినాదం)**
మండలంలోని తీదేడులో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను తీవ్రంగా నిర్లక్ష్యం చేసిన ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన వార్డు సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులకు వినతి పత్రాలు అందజేసినట్లు వారు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో వార్డు సభ్యులు ధరణిపతి రమణ రావు , పాపయ్య, తదితరులు ఉన్నారు.

## 31న సీఎం కప్ టోర్నమెంట్

**ఆర్మూర్, అక్టోబర్ 29-( నినాదం)**
బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామంలో మండల స్థాయి సీ.ఎం. కప్ టోర్నమెంట్ ఈనెల 31వ తేదీన నిర్వహించడం జరుగుతుందని మోర్తాడ్ మండల ఎంపీడీవో తిరుమల ఒక ప్రకటనలో గురువారం రోజున తెలియజేశారు. మండల స్థాయి సీ.ఎం. కప్ మోర్తాడ్ గ్రామంలోని మార్కెట్ గ్రౌండ్ లో నిర్వహించడం జరుగుతుందని, క్రీడా పోటీలకు మార్కెట్ గ్రౌండ్ ను, క్రీడలు సజావుగా నిర్వహించేందుకు సర్వ సిద్ధం చేయడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. ఈ క్రీడా పోటీలలో మోర్తాడ్ మండలంలో గల 10 గ్రామాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈనెల 31న జరిగే మండల స్థాయి సీ.ఎం. కప్ టోర్నమెంటులో కబడ్డీ,ఖో ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, యోగ క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులు,ఈ క్రీడ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి, అట్టి క్రీడాకారులను నియోజకవర్గ, జిల్లాస్థాయి క్రీడలకు పోటీలకు ఎంపిక చేసి పంపడం జరుగుతుందని మోర్తాడ్ మండల ఎంపీడీవో తిరుమల ఒక ప్రకటనలో తెలియజేశారు.

## సమాచార కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బాబురామ్ నాయక్

**చింతపల్లి, జనవరి 29(నినాదం)**



తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ ను సమాచార హక్కు సేవా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు కేతావత్ బాబురామ్ నాయక్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ ను కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బాబురామ్ నాయక్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కింద ప్రభుత్వ పాలనలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచడానికి తమ సొసైటీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. సామాన్య ప్రజలకు చట్టం పట్ల అవగాహన కల్పించడంలో కమిషన్ అందిస్తున్న సహకారం గొప్పదన్నారు. రాబోయే రోజుల్లో సమాచార హక్కు చట్టాన్ని మరింత బలోపేతం చేసి, ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని కమిషనర్ ను కోరినట్లు ఆయన తెలిపారు.

## ఎస్టీలకు రాజ్యాంగబద్ధ రిజర్వేషన్లు కల్పించాలి

**మున్సిపల్ ఎన్నికల్లో గిరిజనులకు న్యాయం చేయాలి : బంజారా భారత్ రాష్ట్ర అధ్యక్షుడు వి. హన్మనాయక్**


**మహేశ్వరం, జనవరి 29 (నినాదం)**
మున్సిపల్ ఎన్నికల్లో గిరిజనులకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన రిజర్వేషన్లను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని బంజారా భారత్ రాష్ట్ర అధ్యక్షుడు వి. హన్మనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన ఎస్టీలకు రిజర్వేషన్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం హైదరాబాద్‌లో జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్నాయక్ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా హన్మనాయక్ మాట్లాడుతూ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 243–టి ప్రకారం మున్సిపాలిటీల్లో గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించాల్సి ఉన్నప్పటికీ, ఆ నిబంధనలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో చైర్పర్సన్, మేయర్ పదవులు, అలాగే వార్డుల కేటాయింపులో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు.రాష్ట్రంలో గిరిజనుల జనాభా గణనీయంగా ఉన్నా, స్థానిక స్వపరిపాలన సంస్థల్లో వారికి తగిన ప్రాతినిధ్యం లభించడం లేదని పేర్కొన్నారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, తక్షణమే ఈ అంశంపై ప్రభుత్వం స్పందించి సవరణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వినతిపత్రాన్ని స్వీకరించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్నాయక్ స్పందిస్తూ, గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు హన్మనాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బంజారా భారత్ నాయకులు రామావత్ బోనసాయక్, హన్మంత్, శంకరానాయక్ తదితరులు



# పని హక్కు పునరుద్ధరించాలి

**ఉపాధి హామీ చట్టం అమలుకు మైసిగండి గ్రామ సభ వినతిపత్రం**

**మహేశ్వరం, జనవరి 29 ( నినాదం)**
భారత రాజ్యాంగం కల్పించిన పని చేసే హక్కును పరిరక్షించాలంటూ మైసిగండి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సభ బలమైన స్వరం వినిపించింది. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (MGNREGA) ను పునరుద్ధరించి, పూర్తిస్థాయిలో అమలు చేయాలంటూ గ్రామ సభ తరఫున సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రేమ జవహర్ లాల్ మాట్లాడుతూ.. పని కోరిన వెంటనే పని పొందేలా చట్టపరమైన హామీని అమలు చేయాలని, సంవత్సరంలో ఏ సమయంలోనైనా పని కోరే ప్రజల హక్కును కాపాడాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధి హామీ చట్టం యొక్క దేశవ్యాప్త స్వభావాన్ని కొనసాగించడంతో పాటు, పనుల ఎంపిక, ప్రణాళిక రూపకల్పనలో గ్రామ పంచాయతీలకు ఉన్న అధికారాలను పునరుద్ధరించాలని వినతిపత్రంలో స్పష్టం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధి హామీ చట్టం గ్రామ పేదలకు జీవనాధారంగా మారిందని గ్రామ సభ అభిప్రాయపడింది. ఈ చట్టం బలహీనపడితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుందని హెచ్చరించారు. ముఖ్యంగా మహిళలు, వ్యవసాయ కూలీలు, నిరుపేద కుటుంబాలకు ఉపాధి హామీ చట్టం రక్షణ కవచంలా ఉందని పేర్కొన్నారు.కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి, ఉపాధి హామీ చట్టం ను ప్రజల అవసరాలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో అమలు చేయాలని గ్రామ సభ తరఫున వినతిపత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హిరాసింగ్ నాయక్, మాజీ వార్డు సభ్యులు తులసి రామ్ నాయక్, సాయి కుమార్ తదితరులు ఉన్నారు



## ఎమ్మెల్యేను, కాంగ్రెస్ ఇంచార్జ్ నాయకులను కలిసి శుభాకాంక్షలు తెలిపిన భీంగల్ సర్వ సమాజ్ అభివృద్ధి కమిటీ సభ్యులు

**భీంగల్ పట్టణ అభివృద్ధికి, ఎమ్మెల్యే, ఇన్చార్జ్ నాయకులు సహకరించాలి**

**ఆర్మూర్, జనవరి 29 ( నినాదం):**
బాల్కొండ నియోజకవర్గం భీంగల్ పట్టణ నూతన సర్వ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గురువారం రోజున బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి భీంగల్ పట్టణ సర్వ సమాజ్ అభివృద్ధి కమిటీ సభ్యులు బాల్కొండఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిని కలిసి పూలమాలలు వేసి సాల్వలు కప్పి సత్కరించి అభినందనలు తెలియజేశారు. బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సైతం భీంగల్ పట్టణ నూతన సర్వ సమాజ్ గ్రామ బుద్ధి కమిటీ సభ్యులను సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం భీంగల్ సర్వ సమాజ్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తమ భీంగల్ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. అనంతరం భీంగల్ పట్టణ సర్వ సమాజ్ గ్రామ అభివృద్ధి కమిటీ నూతన సభ్యులు మోర్తాడ్ గ్రామంలోని ప్రజా నిలయ భవనంలో బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డిని కలిసి, పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. నూతన భీంగల్ పట్టణ సర్వ సమాధి కమిటీ సభ్యులకు సైతం కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి వారికి ఘనంగా సన్మానించి సత్కరించి అభినందనలు తెలియజేశారు. భీంగల్ నూతన సర్వ సమాజ్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి తమ భీంగల్ పట్టణ అభివృద్ధికి సహకరించాలని విన్నవించారు. భీంగల్ పట్టణ నూతన సర్వ సమాజ్ గ్రామ బుద్ధి కమిటీ సభ్యులకు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి తమ వంతు అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భీంగల్ భీంగల్ పట్టణ సర్వ సమాజ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పఠాని కృష్ణ, ఉపాధ్యక్షులు రఘు, కోశాధికారి భూమేష్, రైటర్ రాజు, తోట గంగాధర్, కన్నె సురేందర్, సుంకరి సురేష్, లింగం, ప్రసాద్,కమిటీ సలహాదారులు, తదితరులు, పాల్గొన్నారు.





# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం
30 జనవరి
2026


# మున్సిపల్ పోరు.. అధికారానికి అగ్నిపరీక్ష!

**రసవత్తర సమరం!**
**రాజకీయాలకి రెఫరెండం**
**మహిళా ఓటే తుది తీర్పు..**



**ధర్మపురి ప్రతినిధి జనవరి 29 (నినాదం) :** ఇక్కడ గెలుపు అంటే మున్సిపాలిటీ కాదు.. రాజకీయ ఆధిపత్యానికి సర్టిఫికెట్! గెలిచిన పార్టీకి ఊపు.. ఓడిన పార్టీలకు వలసల తుఫాన్! ధర్మపురి పురపోరు.. అధికార పక్షానికి అగ్నిపరీక్షగా – ప్రతిపక్షాలకు జీవన్మరణ సమరంగా మారింది. ధర్మపురి మున్సిపల్ ఎన్నికలు రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించడమే కాదు... రాజకీయాల్లో రాబోయే పరిణామాలకు దిక్సూచి కానున్నాయి. ఇది కేవలం కౌన్సిలర్ల ఎన్నిక కాదు... అధికారంపై ప్రజాభిప్రాయానికి పట్టం కట్టే రెఫరెండం! ఏ పార్టీకి ఉత్సాహం ఏ పార్టీకి నీరసం? అన్న సమాధానం ఈ ఎన్నికలతో తేలనుంది. కాంగ్రెస్ పార్టీ అధికార బలమే ఆయుధంగా పనిచేస్తుంటే మరోవైపు సంవత్సరాలుగా పార్టీలో పనిచేసి టికెట్ కోసం ఆశించిన ఆశావహులకు అవకాశం దక్కకపోవడం వారి వ్యతిరేకతే పెద్ద ముప్పు అవబోతుందేమటరీ అనే చర్చ జరుగుతోంది. అధికారంలో ఉండటం కాంగ్రెస్‌కు అతిపెద్ద ప్లస్. ఆరు గ్యారెంటీలు, పెన్షన్లు, ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలు అధికారం సాధించేందుకు ఆయుధంగా మారతాయని పార్టీ గట్టిగా నమ్ముతోంది. మంత్రి స్థాయి నేతలు బహిరంగంగా సవాళ్లు విసరడం చూస్తే... ప్రభుత్వంపై వ్యతిరేకత లేదన్న ధీమా స్పష్టంగా కనిపిస్తోంది. కానీ క్షేత్రస్థాయిలో రైతు భరోసా జాప్యం, సహకార సంఘాల వ్యవస్థలో బయటపడ్డ అవినీతిపై చర్యలు లేకపోవడం, కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆనాటి ప్రభుత్వం కాంగ్రెస్ కార్యకర్తలపై చూపిన ప్రతాపాన్ని మర్చిపోయి, యూత్ కాంగ్రెస్ వ్యతిరేకించిన బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం వంటి అంశాలతో పాటు అభివృద్ధి పనుల విషయంలో సంతృప్తి కనిపించడంలేదన్న విమర్శలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. మధ్యతరగతి ఓటర్లలో పెరుగుతున్న అసంతృప్తి వంటి పలు అంశాలు కాంగ్రెస్‌కు తలనొప్పిగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక్కడ ఓటమి వస్తే... అది కేవలం మున్సిపల్ పరాజయం కాదని ప్రభుత్వ వ్యతిరేకతకు రాజకీయ సర్టిఫికెట్‌గా మారే ప్రమాదం ఉందన్న అభిప్రాయం కూడా ప్రజల్లో వ్యక్తం అవుతోంది. ధర్మపురి బీఆర్ఎస్ పార్టీ ఉనికికే ఈ మున్సిపల్ ఎన్నికలు ప్రశ్నగా మారనునున్నాయి. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల పరాజయాలతో డీలా పడ్డ గులాబీ శ్రేణులకు ఈ ఎన్నికలు జీవనాడి వంటివని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. కేసీఆర్ హయాంలో జరిగిన పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, ఐటీ పురోగతినే తమ ప్రధాన అస్త్రంగా బీఆర్ఎస్ ప్రచారం చేస్తోంది.కానీ బీఆర్ఎస్ పార్టీ లోని కీలక నేతలు వరుసకట్టి కాంగ్రెస్ పార్టీ లోకి వలస వెళ్లడంతో పార్టీ క్యాడర్ క్షేత్రస్థాయిలో పనిచేసే అవకాశం లేకుండా పోయింది. బీఆర్ఎస్ పార్టీ అధినేతల అంతర్గత కుటుంబ విభేధాల బహిరంగ ప్రదర్శన ప్రజల్లో నిత్యం చర్చనీయాంశంగా మారడంతో అంతటా కార్యకర్తల్లో నైరాశ్యం నెలకొంది. ఈ ఎన్నికల్లో కూడా వెనుకబడితే... బీఆర్ఎస్ భవిష్యత్తు మరింత ఇరకాటంలో పడటం ఖాయం. ఈ పోరు గెలవకపోతే పార్టీ పునరుజ్జీవనం మరింత దూరమవుతుందన్న సంకేతాలు వెలువడుతున్నాయి. బీజేపీ పార్టీ పట్టణ ఓటు బ్యాంకే ధైర్యంగా ముందుకు సాగుతోంది అంతర్గతంగా సహజంగానే బలమైన ఓటు బ్యాంకు ఉన్న బీజేపికి హిందుత్వ అజెండా, కేంద్ర ప్రభుత్వ పథకాలు చాలా బలాన్ని చేకూర్చుతున్నాయి మున్సిపాలిటీల్లో మెజార్టీ సాధిస్తామన్న ధీమా వెనుక కారణం కూడా ఇదే. అయితే...రాష్ట్ర స్థాయిలో బలమైన నాయకత్వం లేకపోవడం , స్థానిక సమస్యలపై స్పష్టమైన దిశా నిర్దేశం లేకపోవడం వంటి అంశాలు బీజేపీకి మైనస్

**ఎవరికీ ఉత్సాహం.. ఎవరికీ నిరాశ?**

కాంగ్రెస్ గెలిస్తే... స్థానిక మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెంట ప్రజలు ఉన్నారని , రేవంత్ రెడ్డి నాయకత్వానికి తిరుగులేదని ముద్రపడుతుంది. బీఆర్ఎస్ పుంజుకుంటే... కేసీఆర్ మార్క్ రాజకీయానికి ఇంకా ప్రాణం ఉందన్న సంకేతం వచ్చినట్లవుతుంది. బీజేపీ అధిక స్థానాలు గెలిస్తే... వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు తామే ప్రత్యామ్నాయమని అటు కేంద్రానికి ఇటు రాష్ట్ర హైకమాండ్ కు రాజకీయ సందేశంగా మారనుంది. ఫలితాలు తారుమారైతే... ఓడిన పార్టీల్లో వలసలు మరింత పెరిగి, రాజకీయంగా తీవ్ర నైరాశ్యం ఆవరించే పరిస్థితి తప్పదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

**లిచైర్మన్ రేసు:** మహిళల మధ్య హాట్ హాట్ పోరు రెండు సార్లు సర్పంచ్‌గా గెలిచిన అనుభవంతో పాటు గత మున్సిపల్ చైర్మన్‌గా సంగి సత్తమ్మ ఎన్నికయ్యారు. ఆమెకు అదే బలంగా మారింది. ఈసారి బీఆర్ఎస్ నుంచి సంగి సత్తమ్మతో పాటు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి భార్య వెన్నెల పేరు కూడా చైర్మన్ రేసులో వినిపిస్తోంది. కాంగ్రెస్ నుంచి ఆశావహులు ఎక్కువ కావడంతో చైర్మన్ పీఠం ఎవరిని వరిస్తుందో అంచనా వేయడం కష్టమే. ఐనప్ప టికీ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గెలిచిన తర్వాత కాంగ్రెస్‌ను బలోపేతం చేయడంలో కీలకంగా వ్యవహరించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంగనభట్ల దినేష్ , స్థానిక నేత వేముల రాజు వారి కుటుంబ సభ్యుల పేర్లు కూడా రేసులో చర్చకు వస్తున్నాయి. వేముల రాజు భార్య నాగలక్ష్మి గతంలో కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్‌గా పనిచేశారు. మున్సిపల్ ఎన్నికలకు సంవత్సరం ముందునుండే రిజర్వేషన్ అనుకూలిస్తే చైర్మన్ పదవికి పోటీ చేస్తామన్న విషయం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు విన్నవించినట్లు విశ్వసనీయ సమాచారం. మరోవైపు, 30 ఏళ్లుగా కాంగ్రెస్‌ను నమ్ముకుని పనిచేసిన సంగనభట్ల దినేష్ భార్య 3వ వార్డు మాజీ కౌన్సిలర్ సంగనభట్ల సంతోషి పేరు కూడా చైర్మన్ బరిలో బలంగా వినిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో బీజేపీ రెండు ప్రధాన పార్టీలకు గట్టి పోటీ ఇవ్వగలదన్న అంచనాలు ఊపందుకుంటున్నాయి.

**అతివలదే ఆధిపత్యం**

నామినేషన్ల ప్రక్రియ నేటితో ముగుస్తుండడంతో క్షేత్రస్థాయిలో పోరు మరింత తీవ్రం కానుంది. పోటీ నుంచి పోలింగ్ వరకు అతివల ఆధిపత్యమే కొనసాగనుంది. అధ్యక్ష స్థానం జనరల్ మహిళకు కేటాయించడంతో మహిళా ఓటే రాజకీయాలను మలుపు తిప్పేస్తోంది. ఓటర్ల లెక్కలు కూడా ఇదే అంశాన్ని స్పష్టం చేస్తున్నాయి. ధర్మపురిలో మొత్తం ఓటర్లు: 14,035 ఉండగా పురుషులు: 6,722 మంది మహిళలు: 7,310 మంది ఉన్నారు పురుషులకన్నా మహిళా ఓటర్లు అధికం కావడంతో...మహిళల నిర్ణయమే గెలుపు – ఓటమిని తేల్చనుంది. విదేశాల్లో, ఇతర ప్రాంతాల్లో ఉన్న పురుష ఓటర్లకన్నా స్థానికంగా ఉండే మహిళల ఓటే కీలకంగా మారనుంది. దీంతో ఆశావహులు ఇప్పటికే మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో బిజీ అయ్యారు. ఈ పురపాలిక పోరు చిన్నది కాదు... ఓడిన పార్టీల్లో పెద్ద రాజకీయ భూకంపమే సంభవిస్తుందని రాజకీయ విశ్లేషకుల అంచనా. పురపోరు చిన్న ఎన్నిక కాదు. ఇక్కడి ఓటు ముద్ర అధికారానికి బలం ఇస్తుందా? వ్యతిరేకతను బయటపెడుతుందా? అన్నది తేల్చే రాజకీయ క్షణంగా మారనుంది. పదవుల కోసం పోరాటం ఒకటి... ప్రజాభిప్రాయానికి పట్టం కట్టడం మరోటి. ధర్మపురి పురపోరు రెండో దానికే వేదిక కానుంది.

# సీఎం కప్‌తో గ్రామీణ క్రీడా ప్రతిభకు పట్టం



**నూతనకల్,జనవరి 29 (నినాదం):** గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తుందని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ క్రీడలను పలువురు ప్రారంభించి మాట్లాడారు.పల్లెలోని యువత విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంపొందించుకోవాలని దీనివల్ల శరీరక దృఢంతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా లభిస్తుంది అన్నారు.అలాగే తమ ఎంచుకున్న క్రీడలో కష్టపడి రాణిస్తే పల్లె స్థాయి నుండి ప్రపంచ స్థాయి ఛాంపియన్లుగా ఎదుగొచ్చన్నారు. సీఎం కప్ క్రీడల ద్వారా ప్రభుత్వం యువతకు,విద్యార్థులకు క్రీడా ప్రతిభను ప్రదర్శించుకునే గొప్ప వేదికను కల్పించిందన్నారు. ఈనాటి కార్యక్రమంలో ఎంపీడీవో సునీత,తాసిల్దార్ శ్రీనివాసరావు,ఎంఈఓ రాములు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి,సర్పంచ్ మల్లికార్జున్, కృష్ణా నాయక్,వివిధ శాఖ అధికారులు,ప్రజాప్రతినిధులు, పీఈటీ,క్రీడాకారులు, పాల్గొన్నారు.

# భర్త జాడకోసం భార్య ఆరాటం



**వికారాబాద్, జనవరి 29(నినాదం ):** గత వారం రోజులుగా భర్త ఆచూకీ లభించకపోవడంతో భాధాతప్తా హృదయంతో భర్త జాడకోసం భార్య ఆరాటపడుతోంది. వివరాల్లోకి వెళితే జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం ఆర్కతల గ్రామానికి చెందిన ఎం డి మస్తాన్ (40) భార్య షహనాజ్, పిల్లలతో కలిసి దేశ రాజధాని ఢిల్లీ లో ఉంటున్న బంధువుల వద్దకు వెళ్ళారు. ఈ నేపథ్యంలో తిరిగి రైలు ద్వార స్వగ్రామం ఆర్కతలకు వస్తున్న తరుణంలో నాగపూర్ రైల్వేస్టేషన్ నుండి మస్తాన్ కనిపించలేదని భార్య షహనాజ్ తెలిపారు. ఈ నేపథ్యంలో వికారాబాద్ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశామని, నాగ్పూర్ రైల్వే స్టేషన్ లో సీ సీ పుటేజ్ పరిశీలన చేసిన ఆచూకీ లభించలేదని ఆమె చెప్పారు. తండ్రి కోసం పిల్లలు ఆవేదన చెందుతున్నారని ఆమె విలపిస్తూ తెలిపారు. మస్తాన్ ఆచూకీ లభించినట్లయితే 9059651852 నెంబరుకు సమాచారం ఇవ్వాలని ఆమె కోరారు.

## వీధి కుక్కలతో భయభ్రాంతులకు

# గురవుతున్న స్థానిక ప్రజలు



**మల్కాజిగిరి, జనవరి 29 (నినాదం) :** మౌలాలి సర్కిల్ పరిధిలో వీధి కుక్కలతో వీధి కుక్కలతో స్థానిక ప్రజలు భయ భ్రాంతులకు స్థానిక ప్రజలు వాపోతున్నారు. మౌలాలి డివిజన్ వెంకటేశ్వర టెంపుల్ రోడ్డులో ఒక కుక్క ఉంటుందని ఆ కుక్క రోజుకు ఇద్దరు ముగ్గురిని కరుస్తున్నదని ఇప్పటికే ఎంతో మందిని గాయపరిచింది అని స్థానికులు చెబుతున్నారు. ఎవరికి చెప్పినా పట్టించుకోవడం లేదని జీహెచ్ఎంసీ వారికి కంప్లైంట్ పెట్టినా ఎవరు రావడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జీహెచ్ ఎంసీ అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నరు..

# 12న జరిగే సార్వత్రిక సమ్మె కరపత్రాల విడుదల

**4 లేబర్ కోడ్ లు రద్దు అయ్యే వరకు పోరాడండి.**
**కార్మికులకు. సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకల జంగయ్య పిలుపు**



**రాజేంద్రనగర్ జనవరి 29 నినాదం:** నాలుగు లేబర్ కోడ్ లు రద్దయ్యే వరకు కార్మిక వర్గం తెగించి పోరాటం నిర్వహించాలని ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెకు సిపిఐ మద్దతు ఇస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి జాతీయ సమితి సభ్యుడు పాలమాకుల జంగయ్య తెలిపారు. గురువారం శంషాబాద్ పట్టణకార్యాలయంలో ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మె కరపత్రాలను కార్మిక నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా పాలమాకు జంగయ్య మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి వాటిని నిర్వీర్యం చేయడం దుర్మార్గమని ఆయనవిమర్శించారు. వ్యవసాయ నల్ల చట్టాలను విద్యుత్తు చట్టాలను తక్షణమే ఉపసంహరించాలని ఆయన డిమాండ్ చేశాడు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని జి రాంజీ పేరుతో మార్చి ఆ పథకాన్ని నీరు కార్చాలని చూడడం బాధాకరమని ఆయన మండిపడ్డారు.ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు సక్రమంగా అమలు చేయకుండా కార్మికులను ఉద్యోగులను వేధిస్తున్న పరిశ్రమ యాజమాన్యాల పైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు . ఫిబ్రవరి 1న తుక్కుగూడ లో జరిగే కార్మిక సదస్సును విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బాతరాజు నరసింహ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె చందు యాదవ్, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సక్రు నాయక్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మున్సిపల్ సంఘం నాయకుడు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# మాకు దారి ఇప్పించండీ సార్

**ఎమ్మార్వో, సీఐ లకు ఫిర్యాదు**
**మీ పూర్వీకులా బ్రతకండీ**
**బీసీలు చెప్పినట్టు ఎస్సీలు వినాలని హుకూం**
**నాగర్‌గూడలో రగులుతున్న కుల వివక్ష**





**చేవెళ్ల, జనవరి29(నినాదం):** ఎస్సీ, ఎస్టీ చట్టాలు ఎన్ని తెచ్చినా.. కొత్త చట్టాలు ఎన్ని తెచ్చిన దళితులను నేటి సమాజంలో కుల వివక్ష రగులుతూనే ఉంటుంది, అందరం అన్నాదములం, నీ వంట్లో పారేదే రక్తమే.. నా వంట్లో పారేదీ రక్తమే అన్న మాటలు దళితులను పొంగించడానికే అన్న మాటలు రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని నాగర్‌గూడ గ్రామంలో రుజువైంది. పూజలు చేసుకుంటాం అంటామన్న, గుడిలోకి వెళ్లనివ్వకుండా కులంహారంతో గొడవకు దిగుతున్నారు.

**అసలు కథా**

ప్రతీ ఏటా బోనాల పండక్కూ అందరం కలిసి, అమ్మవారికి బోనాలు అర్పించుకుందామంటే బీసీలు మాత్రం మీ బోనాలు మా బోనాలు కలవ కూడదని, మీరు వేరు మేము వేరు అని గతంలో మీ పెద్దలు ఎలా బ్రతికే వారని, మాతో ఎంత దూరంగా ఉండే వారు మీరు ఆ తెలివి లేకుండా పోయిందా అని కులం అహోకారం చూపిస్తున్నారు. మీ కల పిచ్చి మీకు.. మా దేవ దేవతల భక్తి మాకు అని ప్రత్యేంగా దారి వేసుకుంటే బీసీలు అడ్డగిస్తున్నారని నాగర్‌గూడ దళిత యువకులు సబందింత అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు.

**మాకు దారి కావాలి**

బోనాలు చేసుకుని అమ్మవారికి అర్పించుకోవాడానికి వారి దారిలో కాకుండా ప్రత్యేకంగా, అనుకూలంగా నూతనంగా దారి వేసుకోవాడానికి దారి కావాలని షాబాద్ ఎమ్మార్వో, షాబాద్ సీఐలకు ఫిర్యాదు చేసినట్లు ఆ గ్రామ దళిత యువకులు అంటున్నారు...


## అష్టముఖగండభేరుండ నరసింహస్వామి అలంకరణలో సాలగ్రామ నారాయణుడి దర్శనం




**అల్వాల్, జనవరి 29 (నినాదం) :** ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయం లోని సాలగ్రామ నారాయణుడికి భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా గండభేరుండ నరసింహస్వామి అవతారంలో భక్తులను అనుగ్రహిం చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు మాట్లాడుతూ విష్ణుమూర్తి యొక్క అత్యంత ఉగ్రమైన, అరుదైన రూపం. హిరణ్యకశిపుని సంహరించిన తర్వాత నరసింహుని కోపాన్ని తగ్గించడానికి, శరభుడిని ఓడించడానికి విష్ణువు ఈ రెండు తలల పక్షి, గండభేరుండ రూపాన్ని ధరించారు. దీనిని అష్టముఖ గండభేరుండ నరసింహ స్వామి అని కూడా పిలుస్తారు. గండభేరుండ నరసింహస్వామి హయగ్రీవ, వ్యాఘ్ర, సింహ, గండభేరుండ (రెండు తలల పక్షి), భల్లుక, ఎలుగుబంటి, గరుడ, ఆంజనేయ, వరాహ,ఎనిమిది ముఖాలు, 32 చేతులతో ఉంటారు. ఈ స్వామిని ఆరాధించడం వల్ల శత్రు సంహారం, రోగ నివారణ, దుష్టశక్తుల నుండి రక్షణకలుగుతుందని, ఇది అపారమైన మాయా శక్తి కలిగిన రూపంగా పురాణాల్లో తెలుపబడింది అని అన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారని ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వెంకట రమణ చార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి కమిషనర్‌కు వినతి అందజేసిన

# కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్






**మల్కాజిగిరి, జనవరి 29 (నినాదం) :** మౌలాలి డివిజన్ పరిధిలో ని పలు కాలనీ లలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చొరవ తో శాంక్షన్ అయినా 9 సీ సీ రోడ్లకు నిధులు కేటాయించి వెంటనే పనులు మొదలు పెట్టాలని కోరుతూ గురువారం మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం ను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జె బి ఆర్ స్కూల్ రోడ్డు, శివానంద రోడ్, షఫీ నగర్, హనుమాన్ టెంపుల్ రోడ్, పి బి సూర్య నగర్ కాలనీ రోడ్లు, సంతోష్ మా నగర్ రోడ్ నెంబర్ 7 రోడ్డు, డీమార్ట్ ఆపోజిట్ రోడ్డు, ఎంజే కాలనీ రోడ్ నెంబ ర్ వన్, సుధా నగర్ రోడ్డు, రాక్ చర్చ్ రోడ్డు, తదితర పనుల కు జిహెచ్ఎంసి కమిషనర్ సాంక్షన్ ఇచ్చి 2 నెలలుగా కావస్తున్న ఇంకా పనులు మొదలు కావడం లేదని, వెంటనే నిధులు కేటాయిం చి పనులు మొదలు పెట్టాలని కమిషనర్ ను కోరినట్లు తెలిపారు.





# వియన్ఆర్ పార్క్ కాపాడడానికి ఎడి సర్వే చేయాలి : ఆకుల సతీష్



**కుత్బుల్లాపూర్, జనవరి 29 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ సర్కిల్ ప్రగతి నగర్ సర్వే నెంబర్ 142నుండి 144 వరకు మూడు ఎకరాల విస్తీర్ణం కలిగిన 200 కోట్ల విలువైన పార్క్ స్థలము అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. 2018 నుంచి గ్రామపంచాయతీ పార్కు అభివృద్ధి కోసం నిధులు కేటాయించడమే కాకుండా నిజాంపేట్ కార్పొరేషన్ ఏర్పడిన అనంతరం కోట్ల రూపాయలు ఖర్చు చేసి మొక్కలను పెంచడం కాకుండా పార్కును అభివృద్ధి చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం లో మంత్రి స్థాయి వ్యక్తి, అప్పటి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, ఆర్డీఓ మల్లయ్య, ఏడిసర్వేయర్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ శ్రీనివాస్ స్పీడు విద్యుత్ ప్రవేట్ కన్స్ట్రక్షన్ సంస్థకు పార్కు స్థలం దారా దత్తం చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ యు ఎల్ సి కాదని ప్రవేట్ స్థలమని తప్పుడు రిపోర్టు తయారుచేసి దాని ఆధారంగా 2023 సెప్టెంబర్ లో పార్కును కబ్జర్వ( కబ్జా) చేసుకుని ఫెన్సింగ్ వేయగా, మేము పూర్తి ఆధారాలతో పలుమార్లు జిల్లా కలెక్టర్ కు, హైడ్రా కమిషనర్ కు ఫిర్యాదు చేయగా ఇదే నెలలో హైడ్రాధికారులు వివన్ఆర్ పార్క్ కబ్జా నుంచి విడిపించడమే కాకుండా పెన్సింగ్ వేసి రక్షించడం హర్షించదగిన పరిణామం అని వినతి పత్రంలో వివరించారు. కానీ పార్క్ స్థలం ప్రభుత్వ భూమి అని పిఎన్ఆర్ కాలేజ్, స్కూల్ నందు సీలింగ్ భూమే కాకుండా సర్వే నెంబర్ 186 ప్రభుత్వ భూమి కూడా కలదు. గౌరవ హైకోర్టు ఉత్తర్వుల మేరకు గత 27వ తారీకు ఏడి సర్వే కోసం దేశించిన పిఎన్ఆర్ కాలేజీ, స్కూల్ యాజమాన్యం సహకరించకపోవడంపై జనవరి 29 గురువారం అడిషనల్ కలెక్టర్ కి తక్షణమే పిఎన్ఆర్ కాలేజ్ ప్రభుత్వ భూమి, సీలింగ్ భూమి ఆక్రమణ పై పూర్తిస్థాయిలో సర్వే చేయాలని, ఈ సర్వే ఆధారంగా వీఎన్నార్ పార్క్ స్థలం కాపాడడానికి ఆస్కారం ఉన్నందున తక్షణమే ఎడి సర్వే జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని విజేందర్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు. అంతే కాకుండా సర్వేనెంబర్ 78,80,82,83,90,95 బాచుపల్లి ప్రభుత్వ భూములు మైరాన్, క్యాండీర్ సంస్థల నిర్మాణంలో ఆక్రమించుకున్నారని తక్షణమే సర్వే చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని మరొక ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, పాండు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పరిశీలించిన

# నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్



**కరీంనగర్, జనవరి 29(నినాదం) :** రేకుర్తి సమ్మక్క సారలమ్మ జాతరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలోని రేకుర్తి వన దేవతల జాతరను గురువారం రోజున కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ సందర్శించి నగరపాలక సంస్థ ద్వారా చేసిన ఏర్పాట్లను తనిఖీ చేసి పరిశీలించారు. సమ్మక్క సాలమ్మ గద్దెల తో పాటు చుట్టు పరిసర ప్రాంతాల్లో వచ్చే భక్తుల కోసం భారీ ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ సంధర్బంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ,సమ్మక్క సాలమ్మ వన దేవతల జాతరలో భక్తుల కోసం అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించామన్నారు. భక్తులు సమ్మక్క సాలమ్మ వన దేవతలను పెద్ద దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవాలని తెలిపారు. వచ్చే భక్తులకు ఇబ్బం దులు కలగకుండా గద్దెలను చేరేందుకు...దర్శనం కోసం ప్రత్యేక క్యూ లైన్లు, జాతర పరిసర ప్రాంతం మొత్తం లైటింగ్ ఏర్పాటు, త్రాగు నీటి సౌకర్యం, తాత్కాలిక మరుదొడ్ల వసతి, చలువ పందిళ్ళు, తాత్కాలిక వసతి సౌకర్యం, పార్కింగ్ ఏర్పాటు, సీసీ కెమెరాల ఏర్పాటు, ప్రజలకు ఇ బ్బంది కలగకుండా బందోబస్తు, ఎక్కడ అపరిశుభ్రత లేకుండా పారిశుధ్య పనులు తదితర అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ లచ్చిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం
30 జనవరి
2026


# కేసీఆర్ పాలన ఒక స్వర్ణ యుగం

**కెసిఆర్ కి నోటీసులు ఇవ్వడం**
**అంటే సూర్యుని మీద ఉమ్మేసినట్టే**
**రేవంత్ వచ్చాక అన్ని ఆగమైందని**
**తెలంగాణ ప్రజలకు అర్థమైంది**
**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**





**సిద్దిపేట, జనవరి 29(నినాదం):** నంగునూర్ మండలం అక్కెన పల్లి గ్రామం లో జరిగిన సమ్మక్క సారలమ్మ జాతర లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ అందరం మేడారం పోలేం అందుకే ఇక్కడ జరుపుకుంటున్నాం అన్నారు సమ్మక్క సారలమ్మ జాతర అక్కనపల్లిలో జరగడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.అమ్మవారి దయవల్ల తెలంగాణ రాష్ట్రం వచ్చింది పసిడి పంటలు పండుతున్నాయి అన్నారు. అమ్మవారి దయతోని అందరూ ఆరోగ్యంగా ఉండాలని మీ మొక్కలన్నీ నెరవేర్చాలని కోరుకుంటున్నా అన్నారు. కెసిఆర్ ఉన్నప్పుడు యూరియా ఇబ్బందులు ఉండేనా ? కానీ రేవంత్ రెడ్డి వచ్చాక యూరియా ఇబ్బందులు వచ్చినాయి అని విమర్శించారు. లైన్లో నిలబడ్డ ఒక్కటి కూడా దొరుకుతలేదు అన్నారు కెసిఆర్ పాలన ఒక స్వర్ణ యుగం అన్నారు. ఫిబ్రవరి వచ్చింది అయినా రైతుబంధు రాలేదు అన్నారు.కానీ రేవంత్ వచ్చాక ఓట్ల కోట్లకు మాత్రమే రైతుబంధు వస్తున్నది అన్నారు. రైతుబంధు లేదు యూరియా దొరకట్లేదు వడ్ల బోనస్ పైసలు పడతలేవు.... అని విమర్శించారు. ఆనాడు కెసిఆర్ దయవల్ల చెక్ డ్యాములు కట్టినం గనుక ఇక్కడ అంత మంచి పంట పండుతున్నది. కాళేశ్వరం వల్ల ఎండాకాలంలో కూడా నీళు పారే పరిస్థితి ఉన్నది అన్నారు.ఆ సమ్మక్క సారక్క అమ్మవార్ల దయ వల్ల మళ్ళీ మంచి రోజులు రావాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతరాజు రేణుక రమేష్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ పిఎస్ఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి బెదురు తిరుపతి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గాలిపోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న కార్పోరేటర్

**దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు**
**చేసిన కార్పోరేటర్ రావుల శేషగిరి**



**కుత్బుల్లాపూర్, జనవరి 29 (నినాదం) :** గాజులరామారం డివిజన్ గాలి పోచమ్మ బస్తీ లో వెలిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ శ్రీ గాలి పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలకు బిజెపి నాయకులు గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, బాచుపల్లి మాజీ కార్పొరేటర్ సుబ్బారావు తో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రచ్చ చక్రధర్, నరసింహ, భాస్కర్, మురళీకృష్ణ శంకర్ నాయుడు శారద, లక్ష్మి,జోగారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## గద్దరన్న 78వ జయంతి ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**సిద్దిపేట,జనవరి29 (నినాదం):** జనవరి 31 న రవీంద్రభారతి సాయంత్రం 4 నుండి నిర్వహించే ప్రజాయుద్ధ నౌక గద్దరన్న 78 వ జయంతి ఉత్సవ పోస్టర్ ను సిద్దిపేటలోని సిద్దిపేట అంబేద్కర్ విగ్రహప్రాంగణంలో వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ ప్రజాసంఘాల నాయకులు ఆవిష్కరించారు ఈ సందర్భంగా విగ్రహ నిర్మాణ కమిటీ చైర్మన్ పోచబోయిన శ్రీహరి యాదవ్ మాట్లాడుతూ కోట్లాది శ్రామిక ఉత్పత్తి సేవా కులాల గోతుకై ప్రజా సాంస్కృతిక సారథియైన ప్రజాయుద్ధ నౌక గద్దరన్న 78 వ జయంతుత్సవాల్లో గద్దరన్న అభిమానులు ప్రజా సంఘాల నాయకులు విజయవంతం చేయాలన్నారు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంఘాల ఋఐ చైర్మన్ బత్తుల చంద్రం గారు మాట్లాడుతూ ప్రజలే గద్దరన్న నిజమైన వారసులని మనందరం కలసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మెట్ల శంకర్ గారు మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం జీవంతాంతం కృషి చేసిన మహనీయులు మన గద్దరన్న అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ జెఎసి సిద్దిపేట జిల్లా చైర్మన్ , రిటైర్డ్ ప్రిన్సిపాల్ గొట్టిపర్తి పాపయ్య,గద్దరన్న విగ్రహ నిర్మాణ కమిటీ కో చైర్మన్ అసలక్ష్మణ్ , టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గాడిపల్లి తిరుపతి రెడ్డి ,జర్నలిస్టు మరసం నాయకులు కే రంగాచారి, టీఎన్జీఓ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కోమాండ్ల విక్రమ్ రెడ్డి ,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కంకటి నవీన్ గౌడ్ ,వీరశైవలింగబలిజ సమాజం అధ్యక్షులు ఆకుల ప్రశాంత్ ,బెల్లె రాములు ,నరేందర్ కొత్వాల్ గారు,బోయ రాములు, మాచాపూర్ మాజీ సర్పంచ్ బాబు, మురళి కృష్ణ , తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో మన ఇందూరు
## మన మేయర్ నినాదంతో ముందుకెళ్దాం

**బిజెపి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి29 (నినాదం) :** రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మన ఇందూర్ మన మేయర్ అనే నినాదంతో బిజెపి శ్రేణులు ప్రతి డివిజన్ లో ముందుకు వెళ్లాలని బిజెపి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు.గురువారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి అధ్యక్షతన అర్బన్ ఎమ్మెల్యే సమక్షంలో నగరంలోని 22వ డివిజన్ నుండి మాజీ కార్పొరేటర్ పోతుల పురుషోత్తం, తాటికొండ రాము, ఆకుల శ్రీనివాస్, రాజ్ కుమార్, గౌత ఆనంద్, కుందన్ శ్రీనివాస్ లతో పాటు సుమారు 200 మంది డివిజన్ వాసులు బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నరేంద్ర మోడీ వరుసగా గత మూడు ధపాలుగా ప్రధానిగా దేశాన్ని పరిపాలిస్తూ ఏమాత్రం అవినీతి లేని దేశంగా భారతదేశాన్ని ప్రపంచంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతున్నారని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. బిజెపి పార్టీ అంటేనే అభివృద్ధి అని, అభివృద్ధి అంటేనే బిజెపి పార్టీ అని ఆయన కొనియాడారు. ముఖ్యంగా ఎంపీ అర్వింద్ జిల్లాలో చేస్తున్న విస్తృత అభివృద్ధి పనులకు ఆకర్షితులై, మున్సిపల్ ఎన్నికలకు ముందు బీజేపీ పార్టీలో చేరడం శుభపరిణామం అని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఉజ్వల్ యోజన కింద గ్యాస్ సిలిండర్లు తక్కువ ధరకే అందివ్వడం, అలాగే చిరు వ్యాపారులకు ముద్ర లోన్ పథకం కింద లక్ష రూపాయల వరకు రుణ సదుపాయాలు అందివ్వడం, వాటి ద్వారా చిన్న, మధ్య తరగతి ప్రజలు స్వతహాగా వ్యాపారాలు నిర్వహించు కునేందుకు ఈ రుణాలు ఎంతగానో దోహదపడుతున్నాయని ఆయనన్నారు. ఇక రాబోయే రోజుల్లో కచ్చితంగా మున్సిపల్ కార్పొరేషన్ పై బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని ఈ చేరికల ద్వారా తనకు పూర్తి నమ్మకం కలుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా 22వ డివిజన్ మహిళా మణులు రాబోయే రోజుల్లో బిజెపి వైపే తాముంటామని భరోసా కల్పించారు.

## కేసీఆర్‌ను టచ్ చేస్తే ఊరుకోం

**బీఆర్ఎస్ యువజన నాయకులు సామల్ల సాయి ప్రేమ్**

**సిద్దిపేట జనవరి 29 (నినాదం):** కేసీఆర్ ని టచ్ చేయడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమే. అన్నారు సిద్దిపేట పట్టణ బిఆర్ఎస్ యువజన నాయకులు సామల్ల సాయి ప్రేమ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రాన్ని సాధించి,తెలంగాణను దేశానికి దిక్సూచిగా నిలిపిన మహానేత కేసీఆర్ అన్నారు. పరిపాలన వైఫల్యాలను కప్పి పుచ్చేందుకు,సింగరేణి కుంభకోణం నుంచి దృష్టి మళ్లించేందు కుసిట్ నోటీసుల పేరుతో రాజకీయ వేధింపులు రేవంత్ రెడ్డి చౌకబారు రాజకీయాలకు నిదర్శనం. అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో తమ ఆరు గ్యారంటీల అమలు విష యంలో విఫల మై డైవర్షన్ పాలిటిక్స్ కు తెరలేపిన కాంగ్రెస్ పార్టీకి రానున్న రోజుల్లో ప్రజలే తగిన సమాధానం చెబుతారు.అన్నారు

## సమ్మక్క సారలమ్మ జాతరలో
## పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి



**సిద్దిపేట, జనవరి 29( నినాదం):** చిన్నకోడూరు మండలం కిష్టాపూర్ గ్రామంలో జరుగుతున్న శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర లో ప్రముఖ వ్యాపారవేత్త రాజేశ్వర్ రెడ్డి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వారు అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కవిత లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ గొల్లపల్లి లచ్చయ్య, ఐలయ్య, తిరుపతి, వార్డు మెంబర్ అంజి, కమలాకర్, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎర్రవెల్లి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం
## అందజేసిన వంగ రాజేశ్వర్ రెడ్డి

**సిద్దిపేట, జనవరి 29 (నినాదం):** చిన్నకోడూరు మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ జరీనా గత కొద్ది ఈ నెలలుగా బోన్ క్యాన్సర్ తో బాధపడుతుంది.ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ కుంభాల మణెమ్మ (చంద్రశేఖర్) తెలుపగా వెంటనే స్పందించి వారి కుటుంబానికి రూ. 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి . కార్యక్రమంలో వార్డు మెంబర్లు శానగొండ రాజు, దార శోభ, కప్పెర రోజా, అక్కి తిరుపతి, అజయ్, అనీల్, శ్రీధర్, శివ కుమార్, నిరంజన్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు



# అంబేద్కర్ భవనం
# ప్రజా అవసరాలకు వాడుకోవాలి



**అల్వాల్, జనవరి 29 (నినాదం) :** వెంకటాపురం లోని అంబేద్కర్ భవనం ను ప్రజా ఉపయోగ కార్యాలయాలకుఉపయోగపడే విధంగా అనుమతులు ఇవ్వాలని, డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరులకు వినతిపత్రం అందజేశారు. ఆ భవనంలో ఇదివరకే బస్తీ దవాఖాన కొనసాగుతున్న దని భవనం మొత్తం దవాఖానాగాకొనసాగుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు కరుణానిధి, నిమ్మ కృష్ణారెడ్డి, అరుణ్ కుమార్, సెంథిల్ కుమార్ ,సెల్వ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనారిటీ యువకులు

**కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



కల్వకుర్తి, జనవరి 29 (నినాదం) : కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ ఖలీల్ ఆధ్వర్యంలో గురువారం కల్వకుర్తి పట్టణంలోని అబుబాకర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మైనార్టీ యువకులు భారీ ఎత్తున ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,నాగర్ కర్నూలు జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ లు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ప్రజాభివృద్ధి కాంక్షించే పార్టీకి మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు మద్దతు తెలిపాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని తెలిపారు.రానున్న రోజుల్లో కల్వకుర్తి మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనార్టీ యువకులు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మనీలా సంజీవ్ యాదవ్, జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ మసూద్, రమాకాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మల్లేపల్లి జగన్, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ రేష్మ బేగం,మాజీ కౌన్సిలర్లు షేక్ ఏజాస్,గోరటి శ్రీనివాసులు,బాలునాయక్, నాయకులు చిన్న రాంరెడ్డి, చిత్తారి శ్రీనివాసులు,చిన్న, రాంపర్వతాలు,హనుమాన్ నాయక్, మైనార్టీ నాయకులు మక్బూల్,కుద్దూస్,రెహానా బేగం,ముక్తాధర్,సోఫీ,యాహి యఖాన్, సిరాజ్, జహంగీర్, ఖలీల్,మాజీద్,సల్మాన్,షన్న, తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ లేకుండా
## ఆసుపత్రులు నడిపితే మూసివేతే

**ఆస్పత్రులు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి**
**డయాగ్నస్టిక్ సెంటర్లు తగిన నిబంధనలు పాటించాలి**
**ప్రైవేటు వైద్య రంగానికి డీఎంహెచ్ఓ తుకారాం రాథోడ్ హెచ్చరిక**
**జిల్లాలో డయాగ్నస్టిక్, ఐఎంఎ ప్రతినిధులతో సమావేశం**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జనవరి29(నినాదం) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఇకపై సహించబోమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. తుకారాం రాథోడ్ స్పష్టంగా హెచ్చరించారు. జిల్లాలోని అన్ని ప్రైవేటు ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్ల నిర్వాహకులతో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించిన కీలక సమావేశంలో ఆయన ఫ్రంట్ పేజీ స్థాయి హెచ్చరికలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఐ.హెచ్.ఐ.పి (ఇంటెన్సివ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్‌ఫాం) అమలుపై విస్తృతంగా వివరించారు. జిల్లాలోని ప్రతి డయాగ్నస్టిక్ సెంటర్ తప్పనిసరిగా ఎల్, పి ఫార్ములను నింపి జిల్లా కార్యాలయానికి పంపాలని, ఈ ఫార్ముల ద్వారా 14 రకాల వ్యాధుల సమాచారాన్ని నిరంతరం అప్డేట్ చేయాల్సి ఉంటుందని ఆదేశించారు. డేటా సమర్పణలో నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఐఎంఏ కమిటీతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన డీఎంహెచ్ఓ, అర్హత లేని వైద్యులు వైద్యం అందించడం నేరమని, అలాగే రిజిస్ట్రేషన్ లేకుండా ఆసుపత్రులు నిర్వహిస్తే మూసివేత చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆయుష్ ఆసుపత్రుల్లో జరుగుతున్న వైద్య సేవలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలిపారు. ఆసుపత్రులు నిర్వహించాలంటే జిల్లా స్థాయిలో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, తాత్కాలిక అనుమతి పొందిన వారు 45 రోజులలోపు పర్మినెంట్ రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేయాలని ఆదేశించారు. అలాగే బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, పొల్యూషన్ కంట్రోల్, ఫైర్ సేఫ్టీ అనుమతులు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. రోగుల భద్రత, సౌకర్యాలే ప్రథమ ప్రాధాన్యమని పేర్కొన్న డా. తుకారాం రాథోడ్, ఆసుపత్రుల్లో త్రాగునీటి సౌకర్యం కల్పించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, టాయిలెట్లను శుభ్రంగా నిర్వహించడం తప్పనిసరి అని ఆదేశించారు. అదేవిధంగా సాధారణ కాన్పులను ప్రోత్సహించాలి, అవసరం లేని సిజేరియన్ కాన్పులకు పూర్తిగా బ్రేక్ వేయాలని స్పష్టం చేశారు. 24 గంటల సేవలు అందిస్తున్నామని బోర్డులు పెట్టిన ఆసుపత్రుల్లో ఆ సేవలు నిజంగా అందుబాటులో ఉండాలని, లేనియెడల శాఖాపరమైన చర్యలు తప్పవని మరోసారి హెచ్చరించారు. ఈ సమావేశంలో ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ సి. రాజ్యలక్ష్మి, డాక్టర్ బి.ఎస్. రావు, డాక్టర్ సి.హెచ్. రాజశేఖర్, డాక్టర్ ఎం. మహమ్మద్ పాషా, డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డిపై కక్ష సాధింపు
# చర్యలు పరాకాష్టకు చేరాయి

**తెలంగాణ జాతిపిత**
**కేసీఆర్‌కి నోటీసులు జారీ చేయడం**
**తెలంగాణ అస్తిత్వానికే అవమానం**
**వేల్పూర్‌లో సీఎం**
**రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం**



**ఆర్మూర్, జనవరి 29( నినాదం):** తెలంగాణ సాధకుడు కేసీఆర్ కి సిట్ నోటీసులు జారీ చేయడానికి నిరసిస్తూ బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్. పార్టీ. బాల్కొండ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులతో, నాయకులతో కార్యకర్తలతో కలిసి సీ.ఎం. రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ తగులబెట్టి నిరసన తెలియజేశామని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధిలో తీర్చి దిద్దిన, తెలంగాణ జాతిపిత కేసీఆర్ కి సిట్ నోటీసులు ఇవ్వడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలు పరాకాష్టకు చేరాయని ఎమ్మెల్యేతో పాటు నాయకులు మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, పాలనను గాలికి వదిలేశారని విమర్శించారు. ప్రజల దృష్టిని మళ్లించడానికే కాళేశ్వరం కమిషన్లని, సిట్ అని, ఫోన్ ట్యాపింగ్ అని రకరకాల పేర్లతో కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావు, ఇప్పుడు ఏకంగా కెసిఆర్ ని వేధించడం ప్రారంభించడం జరిగిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత మంత్రివర్గాన్ని దండు పాళ్యం బ్యాచ్ గా అభివర్ణిస్తూ, వారు రోజుకో కుంభకోణానికి పాల్పడుతున్నారని, తీవ్ర స్థాయి ఆరోపణలు చేశారు. దొరికింది దొరికినట్టు రాష్ట్రాన్ని దోచుకుతింటున్నారని వారు విమర్శించారు. మాజీ మంత్రి హరీష్ రావు ఇప్పటికే బొగ్గు స్కామ్, సోలార్ పవర్ స్కామ్, సింగరేణి డీజిల్ స్కామ్,ఎక్సైజ్ (మద్యం) స్కామ్‌లను బయటపెట్టారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ స్కామ్‌ల నుండి తప్పించుకోవడానికి, ప్రజల దృష్టి మరల్చడానికి కేసీఆర్ కి నోటీసుల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులకు పెన్షన్లను 200 నుండి 2000 చేసిన ఘనత కేసీఆర్ దని, రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా, సాగునీరు, ఎరువులు, రైతుబంధు అందించి రైతులను ఆదుకున్న గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కోట్లాది మంది ప్రజలను కంటికి రెప్పలా కాపాడు కున్న నాయకుడిని, పోలీసులను అడ్డం పెట్టుకొని అవమానించడం దారుణమ న్నారు.రాబోయే మున్సి పల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయ కులు పనిచేయకుండా, కేసుల చుట్టూ తిరిగేలా చేయాలనే కుట్ర తోనే రేవంత్ రెడ్డి ఈ చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ ని వేధిస్తే ఆ ఉసురు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి, రాష్ట్ర సీ.ఎం.రేవంత్ రెడ్డికి తగలకుండా పోదని హెచ్చరించారు. న్యాయం, ధర్మం తమ వైపే ఉన్నాయని, ఈ కక్ష సాధింపు చర్యలకు తగిన మూల్యం కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించుకోక తప్పదని స్పష్టం చేశారు. యావత్ తెలంగాణ సమాజం,బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ వెంటే ఉంటుందని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గం స్థాయి నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 30 జనవరి 2026


## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**-వరుసగా రెండు సంఘటనలు**

**-విచారణలో పోలీసుల అలసత్వం**



**జమ్మికుంట, జనవరి 29 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని కాకతీయ డిజి స్కూల్ సమీపంలో వాగులో ఒక గుర్తు తెలియని వ్యక్తి(40) అనుమానాస్పద స్థితిలో మృతి ఉన్నాడు. స్థానికంగా ఉన్న మేకలను మేపుకుంటున్న ఎండి సల్మాన్ అనే వ్యక్తి నినాదం మున్సిపాలిటీలో పనిచేస్తున్న సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ కు ఫోన్ చేసి సమాచారం అందించాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన వ్యక్తి ఆనవాళ్లను పరిశీలించారు. దాదాపుగా వ్యక్తి చనిపోయి ఐదు రోజులు అవుతుందని కుళ్ళిన స్థితిలో శవం ఉండడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. ఇదే తరహాలో గత కొద్ది నెలల క్రితం శంభునిపల్లి గ్రామంలో ఓ వ్యక్తిని చంపివేసి గోనె సంచిలో వేసి హతమార్చారు. ఆ వ్యక్తికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడంలో పోలీసులు విఫలమయ్యారు. మిస్టరీగా మారిన ఆ వ్యక్తి మృతికి సంబంధించిన పూర్తి వివరాలను ఇప్పటివరకు పోలీసులు తెలుసుకోకపోవడం పట్ల వారి నిధి నిర్వహణలో ఎంత అలసత్వం వహిస్తున్నారనేది స్పష్టంగా అర్థం అవుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కాకతీయ డీజీ స్కూల్ సమీపంలో మరొక వ్యక్తి మృతి చెందడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి అనుమానాస్పదంగా మృతి చెందిన కేసులపై ప్రత్యేక దృష్టి సారించి మిస్టరీని చేదించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## క్రీడలు జీవితంలో ఒక భాగం : ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, జనవరి 29(నినాదం):**
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీల్లో చివరి రోజు గురువారం స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గండుగులపల్లి, పార్కలగండి, పెద్దగొల్లగూడెం, దమ్మపేట నాలుగు సెక్టార్లకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలుపొందిన క్రీడాకారులకు వారి చేతుల మీదుగా బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. అలాగే క్రీడలు విద్యతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని, క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం పెరగడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం సీఎం కప్ వంటి కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని ప్రతి విద్యార్థి క్రీడల్లోనూ చదువులోనూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



## చేవెళ్ల మున్సిపల్ 14వ వార్డ్‌లో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

**-తలారి యాదయ్య**



**చేవెళ్ల జనవరి 29 (నినాదం):**-రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్ 14 వ వార్డ్ లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని బిఆర్ఎస్ పార్టీ 14 వ వార్డ్ అభ్యర్థి తలారి యాదయ్య గురువారం ఉదయం వార్డులోని ప్రచారంలో ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల పార్టీ సీనియర్ నాయకులంతా మాతో కలిసి ప్రచారంలో పాల్గొంటున్నారని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో వాడు ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## నేడు నియోజకవర్గానికి రానున్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



**జమ్మికుంట, జనవరి 29 (నినాదం) :**
టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ నేడు హుజురా బాద్ నియోజక వర్గం వస్తున్నారని ఆయన కార్యా లయం ఒక ప్రకటనలో తెలిపారు. మినీ మేడారం గా పేరుపొందిన వీణవంక సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకుంటారని వెంకట్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు. అక్కడినుండి జమ్మికుంట మండలంలోని పలు చోట్ల నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు.

# హుజూరాబాద్ లో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**-మున్సిపల్ పోరులో ఆధిక్యం దిశగా కాంగ్రెస్**

**- బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి పలువురి చేరిక**



జమ్మికుంట, జనవరి 29 (నినాదం)
మున్సిపల్ ఎన్నికలు దగ్గర పడుతున్నా కొద్ది కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ పెరుగుతుంది. మున్సిపల్ పోరులో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు.దాంట్లో భాగంగా హుజురా బాద్ పట్టణానికి చెందిన జున్నోజు భాస్కర్, లవన్, శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ప్రణవ్. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ ప్రజలకు దగ్గర యిందనీ,సంక్షేమాన్ని,అభివృద్ధిని కాంక్షించే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతుగా నిలుస్తారని అన్నారు.పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని మున్సిపాలిటీలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి,వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ గూడూరి రాజేశ్వరి-స్వామి రెడ్డి,సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

## విద్యార్థులే రేపటి బాధ్యతాయుత పౌరులు

**-జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో అవగాహన గళమెత్తిన రవాణా అధికారులు**



**మహేశ్వరం జనవరి 29 (నినాదం):**
రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించాలంటే కఠిన చట్టాలకన్నా ముందుగా అవగాహన అవసరమని, ఆ అవగాహన విద్యార్థుల నుంచే మొదలవ్వాలని రవాణా శాఖ అధికారులు స్పష్టం చేశారు. చిన్న వయసులోనే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తే, భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా మారడమే కాకుండా ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని తెలిపారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రంగారెడ్డి జిల్లా తుర్కయం జాల్ పరిధిలోని ఇండస్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ లో గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఆర్టీఓ కార్యాలయానికి చెందిన ఏఎంవిఐ అనూష, రాఘవులు, జగన్, రేబయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన బాధ్యత ఉందన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను నిర్లక్ష్యం చేయడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, వేగ పరిమితులు పాటించకపోవడం వంటి తప్పిదాల వల్ల ఎన్నో కుటుంబాలు అనాథలవుతున్నాయని ఉదాహరణలతో విద్యార్థులకు వివరించారు.

## మద్ది మేడారం సమ్మక్కసారలమ్మలకు పట్టు వస్త్రాల సమర్పణ

**భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించిన ఎమ్మెల్యే దొంతి**



**నల్లబెల్లి, జనవరి 29 (నినాదం):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో నాగరాజు పల్లి శివారులో మద్ది మేడారం సమ్మక్కసారలమ్మల ఆలయాన్ని శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి, భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ప్రతి ఏడాది సంప్రదాయంగా అమ్మవార్లనుదర్శించుకుంటూ, ప్రజల సంక్షేమం కోసం మొక్కులు చెల్లించడం ఆయనకు అలవాటుగా మారింది. ఈ క్రమంలో ఈసారి కూడా అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవ రెడ్డి మాట్లాడుతూ, సమ్మక్కసారలమ్మలు తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవమని, వారి ఆశీస్సులతోనే తాను ప్రజాసేవలో ముందుకు సాగుతున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, రైతుల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, అలాగే నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం అమ్మవార్లను ప్రత్యేకంగా ప్రార్థించినట్లు పేర్కొన్నారు.ప్రజల మధ్య నుంచే ఎదిగిన నాయకుడిగా గుర్తింపు పొందిన దొంతి మాధవ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని స్థానిక నాయకులు పేర్కొన్నారు. రహదారులు, తాగునీటి సమస్యలు, విద్య-వైద్య సదుపాయాల మెరుగుదల, రైతులకు సాగునీటి సౌకర్యాల కల్పన వంటి అంశాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి జిల్లా కార్యదర్శి మాలోత్ రమేష్ నాగరాజుపల్లి సర్పంచ్ ఎరుకల లలిత రఘున , మామిండ్ల వీరయ్య పల్లి సర్పంచ్ ఏడాకుల సరోజన సంపత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండల ప్రభుత్వ మండల తాహసిల్దార్ ముప్పు కృష్ణ ఎంపీడీవో ఉన్నతాధికారులు కూడా హాజరై ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పబ్బు రాజేష్ మాట్లాడుతూ, ప్రజాసేవనే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ కార్యకర్తలకు, యూత్ నాయకులకు, భక్తులకు ప్రభుత్వ ఉన్నతాధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పంచాయతీల అభివృద్ధికి తోడ్పాటు అందించండి

**అధికారులకు బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌ల వినతి**



**దమ్మపేట, జనవరి 29(నినాదం):** మండలంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ లతో కలిసి అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం గురువారం స్థానిక ఎంపీడీఓ బి రవీందర్ రెడ్డి, తహసీల్దార్ రామ్ నరేష్ యాదవ్ లను వారి కార్యాలయల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు గ్రామపంచాయతీ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లి గ్రామాల అభివృద్ధికి తొడ్పాటు అందించాలని, అలాగే పంచాయతీ రాజ్ నిధులు వెంటనే మంజూరు చేయాలనీ కోరారు. పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు పరిష్కరించి, పట్టా పాస్‌బుక్ లు మంజూరు చేయాలనీ ఏమ్మార్వో ను కోరారు. ఈ కార్యక్రమంలో కొమ్ముగూడెం సర్పంచ్ సోయం సత్యవతి, పార్కెలగండి సర్పంచ్ కొమరం సుశీల, తాటిసుబ్బన్నగూడెం సర్పంచ్ సవలం స్వాతి, గున్నేపల్లి సర్పంచ్ తొగర్త అనిత, పెద్ద గొల్లగూడెం సర్పంచ్ యట్ల రామ్‌దాస్ తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం పరిమళించిన వేళ..!

**-అనారోగ్య బాధితులకు అండగా కొమ్ముగూడెం యువత..**



**దమ్మపేట, జనవరి 29(నినాదం):**
మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామంలో అనారోగ్య బాధిత కుటుంబాలకు ఆ గ్రామ యువత అండగా నిలిచారు. కొమ్ముగూడెం గ్రామానికి చెందిన వుకే ఉదయ్ కిరణ్ ప్రాణంతకరమైన తలసేమియా వ్యాధితో భాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స తిసుకుంటున్నారు. కుటుంబానికి పెద్ద దిక్కు అయినా తన తండ్రి చిన్నతనంలో దూరం అవ్వడం ఆర్థిక పరిస్థితితో దీనస్థితిలో ఉన్న వారి కుటుంబానికి కొమ్ముగూడెం గ్రామ యువత మానవత్వంతో భాధిత కుటుంబానికి 10,000 ఆర్థిక సహాయాన్ని గ్రామ సర్పంచ్, వార్డ్ సభ్యులతో కలిసి అందించారు. ఈ క్రమంలో అదే గ్రామంలో కొన్ని సంవత్సరాలు క్రితం కోటా కృష్ణవేణి అనారోగ్యంతో అలాగే కొడుకు అనిల్ టిబి తో భాధపడుతున్న వారి పరిస్థితి చూసి చలించిన గ్రామ యువత, మరియు గ్రామస్థులు ముందుకొచ్చి కుటుంబానికి 25 కిలోలు బియ్యం, మందులు ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం 3,500 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం మట్లాడుతూ ఆపదలో ఉన్న రెండు పేద కుటుంబ సభ్యులకు కొమ్ముగూడెం గ్రామ యువత స్వచ్ఛంధం గా మనవ సేవే మాధవ సేవా అనే భావన తో ముందు వచ్చి భాధిత కుటుంబ సభ్యులకు సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వుకే నరసింహారావు, సోయం వెంకన్నబాబు, సత్యనారాయణ, కీసరి మల్లికార్జునరావు, జోనుబోయిన సుబ్బారావు, పద్దం విజయ లక్ష్మి పలువురు గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

## పదవి కోసం కాదు ప్రజాసేవ కోసం

**-ఎమ్మెల్యే ఆశీస్సులతో నిరంతర అభివృద్ధి కోసం శ్రమిస్తా...**

**-5వ వార్డు అభ్యర్థి గా నామినేషన్ వేసిన గరిగే శోభారాణి శ్రీనివాస్...**

**-సేవకుడిగా పనిచేస్తా ఆశీర్వదించండి**



**సుల్తానాబాద్, జనవరి 29(నినాదం):**
పదవి కోసం కాదు, ప్రజలే ఊపిరిగా పనిచేస్తానని ఐదో వార్డు అభ్యర్థిగా ఆశీర్వదించాలని గరిగే శో భారాణి శ్రీనివాస్ దంపతులు గురువారం నామి నేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాజకీయ కుటుంబంలో జ న్మించి, ఇక్కడే పెరిగి మీ బిడ్డగా మీ కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని, ఒక అవకాశం ఇచ్చి ఆశీ ర్వదిస్తే ఎమ్మెల్యే ఆశీస్సులతో వార్డు అభివృద్ధి కో సం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజా సేవ చేస్తానని మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించాలని గరిగే శోభారాణి శ్రీనివాస్ దంప తులు ప్రజలను కోరారు. ఐదవ వార్డు ప్రజల కష్ట సుఖాలను అందు బాటులో ఉంటానని, అవినీతి రహిత పాలన అందిస్తానని ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని దంపతులు వేడుకున్నారు.


## మళ్లీ బరిలోకి మాజీ కౌన్సిలర్ గుర్రాల స్వప్న శ్రీనివాస్

**-రెండోసారి14వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా నామి నేషన్**




**సుల్తానాబాద్, జనవరి 29 (నినాదం):**
గతంలో తన పదవి కాలంలో చేసిన అభివృద్ధి ప నులు ప్రజలతో ఉన్న సంబంధాలే తనను గెలిపి స్తాయని అందుకే మళ్లీ 14వ వార్డు కౌన్సిలర్ బ రిలో ఉంటున్నారని, ప్రజలు ఆశీర్వదించాలని గు ర్రాల స్వప్న శ్రీనివాస్ దంపతులు కోరారు. గురు వారం 14వ వార్డు బి ఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అ భ్యర్థిగా గుర్రాల స్వప్న శ్రీనివాస్ దంపతులు నా మినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా గుర్రా ల స్వప్న శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో కౌన్సిల ర్ గా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేశా నని, తిరిగి మరోసారి కౌన్సిలర్ గా గెలిపిస్తే 14వ వార్డును మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని గు ర్రాల స్వప్న శ్రీనివాస్ స్పష్టం చేశారు. తాను ప్రజల పక్షాన నిలబడే వాడినని, అన్ని వర్గాల ప్రజలు ఆ శీర్వదించి భారీ మెజార్టీతో కారు గుర్తుపై ఓటు వే సి గెలిపించాలని కోరారు. 14వ వార్డులో సీసీ రో డ్లు డ్రైనేజీలు వీధి దీపాలు నిరంతర మంచినీటి సరఫరాతో పాటు పారిశుధ్యం వంటి మౌలిక వస తులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అందు బా టులో ఉండి సేవ చేస్తామని తమ ఆశాభావాన్ని చేశారు.

## భారాసతో అందరికీ భరోసా



**మంచిర్యాల, జనవరి 29 (నినాదం):** బారాసతో ప్రజలకు భరోసా ఉందని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పేర్కొన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ పూదరి కుమార్ తన అనుచరులతో కలిసి దివాకర్ రావు సమక్షంలో భారాస తీర్థం పుచ్చుకున్నాడు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలకు విసుకు వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు మరిచి కేవలం అధికారాన్ని అడ్డుపెట్టుకొని నియంత పాలన చేస్తుందని దానికి వ్యతిరేకంగా పోరాడాలని సూచించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వాన్ని బలపరుస్తూ 7 వ డివిజన్ కార్పొరేటర్ గా పూదరి కుమార్ ను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు విజిత్ రావు,నస్పూర్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అక్కూరి సుబ్బన్న గారు, నస్పూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి మెరుగు పవన్ పాల్గొన్నారు.

